# 7

# సంపూర్ణ బల్యర్పణ మరియు దాని పర్యవసానములు

## (10వ అధ్యాయం)

పాపములకు పరిహారం నిమిత్తం బల్యర్పణలు కాలం మొదటినుండి జరుగుతుండేవి. ఆదికాండము ప్రకారం, మానవ చరిత్రలో అర్పణలు దేవునికి అర్పించబడుతుండేవి. తరువాత మోషే ధర్మశాస్త్రం అర్పణలను కోరింది. ఆఖరికి అన్యులు కూడ అర్పణలను అర్పించేవారు. ఇవి ఎంతవరకు సఫలం? అర్పించబడిన వేవేల గొర్రెలు, వేలకొద్ది మేకలు, పశువులు ఎన్ని పాపములను పరిహరించాయి? ఈ ప్రశ్నకు హెబ్రీ గ్రంథంలో ఇయ్యబడిన సమాధానాన్ని చూడండి:

> ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణ సిద్ధి కలుగజేయ నేరవు. ఆలాగు చేయగలిగినయెడల సేవించువారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా! అయితే ఆ బలులు అర్పించుటచేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఏలయనగా ఎడ్లయొక్కయు, మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము (హెబ్రీయులకు 10:1-4).

జంతు రక్తముచేత ఏ ఒక్క పాపములు తొలగించబడవు. అలా అయితే ప్రజలకు రక్షణ ఎలా సాధ్యం? బలులను అర్పించేది పాపములను తీసివేయడం కోసమే; కానీ జంతువుల రక్తము పాపములను తీసివేయలేకపోతే, దాని ఉద్దేశమును నెరవేర్చకపోతే, మరి ఏది నెరవేరుస్తుంది?

దీనికి హెబ్రీయులకు 10వ అధ్యాయము జవాబును యిస్తుంది. జంతు బలులు నిరుద్దేశకమైనవి. ఈ లోకం పరిపూర్ణ బలిని గురించి వివరిస్తుంది. జంతు బలులు నెరవేర్చలేకపోయిన దానిని ఇది నెరవేరుస్తుంది. తరువాత, ఆ పరిశుద్ధ బలి యొక్క పర్యవసానాలను గురించి ఈ అధ్యాయం చెప్తుంది.

### క్రీస్తు, మన పరిపూర్ణ బలి

హెబ్రీయులకు 10:1-18లో పాత మరియు క్రొత్త నిబంధనల మధ్యగల భేదమును మనం చూస్తున్నాము. (వాక్య భాగమును చదవండి.) అయితే ఇందులోని ప్రధానమైన తేడా క్రొత్త నిబంధనలోని గొప్ప విధులు లేదా ఘనమైన నైతికత విషయాల్లో కాదు. అలాగే పాత నిబంధన కంటే క్రొత్త నిబంధనలో దేవుడు మరింత కృపగలవాడుగా కనబడడంలోనూ ఈ భేదం కనబడదు. అయితే ఈ తేడా ఒక చిన్న అంశంలో కనబడుతుంది: *పాత నిబంధన పాపములను తీసివేయలేదు; కానీ క్రొత్త నిబంధన క్రీస్తు పరిపూర్ణ బలి ద్వారా – పాపములను*

*తీసివేయగలిగింది.* ఈ క్రింది అంశాలను చూడండి:

*జంతు బలులు పాపములను తీసివేయలేవు గాని, క్రీస్తు బలి ఇది చేయగలిగింది* (10:1–4). పాపములను తీసివేయుటకు జంతుబలులు సరిపోతే ఆ బలులు ఆగిపోయియుండేవి. అవి ఏ మంచిని సాధించాయి? 10:1–4 ప్రకారం, అవి పాపజ్ఞప్తి నిమిత్తము మాత్రమే ఉన్నాయి. (ధర్మశాస్త్ర ప్రకారం పాపములన్నీ సంవత్సరానికొకసారే పూర్తిగా "చుట్టివేయబడ్డాయని" ఈ వాక్యభాగం చెప్పడం లేదు. జంతు బలులు పాపములను తుడిచిపెట్టాయని చెప్పడం అంటే ఆ బలులకు వాక్యం ఇచ్చిన ప్రాధాన్యం కంటే మరింత ప్రాధాన్యతను ఇవ్వడమే అవుతుంది.[1])

*ధర్మశాస్త్రంలోని బలుల విధానాన్ని క్రీస్తు నిర్మూలించాడు.* కీర్తనలు 40లోని వాక్య భాగం ఈ సత్యాన్ని నిశ్చయపరుస్తుంది. క్రీస్తు అర్పణలను నిర్మూలించాడు (ధర్మశాస్త్రమును). అలాగే క్రొత్త నిబంధన లేదా "ఒడంబడికను" స్థాపించాడు (10:9). నిబంధనను స్థాపించడంలో ఆయన విజయమును బట్టి మనం శుద్ధులము కాగలమని స్పష్టం అవుతుంది (10:10).

*ఈ విషయాలను క్రీస్తు తన ఒక్క బలితో ముగించాడు* (10:11–14). 14వ వ. రెండు విషయాలను చెప్తుంది. మొదటిది, క్రీస్తు ఒక్క బలినే అర్పించాడు (ధర్మశాస్త్రంలోని అనేక బలులకు భిన్నంగా). రెండవదిగా, ఆ బలినుండి మేలు పొందినవారు ఒక్కసారే సంపూర్ణులుగా చేయబడ్డారు. ప్రతి సంవత్సరం వారు పాపులని పాపజ్ఞప్తి చేయబడడం లేదు. ధర్మశాస్త్రం చేయలేనిది క్రీస్తు ప్రభు బలి చేసింది: జంతుబలుల రక్తము "సంపూర్ణతను ఇవ్వలేదు" (10:1), గాని క్రీస్తు రక్తము ఇచ్చింది.

*ఆయన నిమిత్తం చేసిన పరిపూర్ణ బలి యొక్క పర్యవసానం మన పాపములు క్షమించబడడం.* రెండు బలుల మధ్య గల తేడాను గురించిన చర్చ 17, 18 వచనాల్లో ముగింపునకు వచ్చింది: " 'వారి పాపములను వారి అతిక్రమములను ఇకను ఎన్నటికి జ్ఞాపకము చేసికొనను' అని ప్రభువు చెప్తున్నాడు. వీటి క్షమాపణ ఎక్కడ కలుగునో అక్కడ పాప పరిహారార్థ బలి యికను ఎన్నడును ఉండదు." పాత మరియు క్రొత్త నిబంధనల మధ్యగల ప్రముఖ భేదం పాపక్షమాపణ. పరిపూర్ణ బలి వలనైన ఈ క్షమాపణ అనవసర బలులను నిర్వీర్యం చేసింది. దీని ద్వారా మనం ఒక ప్రశ్నను ఎదుర్కొంటున్నాము. ఈ పరిపూర్ణ బలి మన జీవితములకు ఏవిధంగా సంబంధించియుంది?

## మన పట్ల, ఆ పరిపూర్ణ బలి యొక్క ప్రభావం

ఆ పరిపూర్ణ బలి ద్వారానైన శుద్ధత మనకు ఆశీర్వాదములు, బాధ్యతలను అందిస్తుంది.

### మన ఆశీర్వాదములు

ఆ ఆశీర్వాదములు ఏమిటి? (చదవండి హెబ్రీయులకు 10:19–21.) అవి "యేసు రక్తము చేత పరిశుద్ధ స్థలములో ప్రవేశించగల ధైర్యము" (10:19, 20) మరియు "దేవుని ఇంటిపైన గొప్ప యాజకుడు" (10:21). ఈ రెండు ఆశీర్వాదములకు ముందు "గనుక" అన్న మాట ఇయ్యబడింది. పరిశుద్ధ స్థలంలోకి ప్రవేశించే భాగ్యం మరియు క్రీస్తుని మన ప్రధాన యాజకునిగా కలిగియుండడం ఎంత ధన్యత!

**మన బాధ్యతలు**

సేవ బాధ్యతలు ఏమిటి? ఇవి మనకు హెబ్రీయులకు 10:22-25లో కనబడతాయి. ఈ వాక్య భాగంలో మూడు బాధ్యతలు పేర్కొనబడ్డాయి. అలాగే ప్రతి బాధ్యతలోను మనము ("let us") అను మాట ఇయ్యబడింది.

*"సన్నిధానమునకు చేరుదము"* (10:22). యథార్థ హృదయము మరియు విశ్వాస విషయంలో సంపూర్ణ నిశ్చయత కలిగి మనం దేవుని సన్నిధి చేరాలి. గతంలో మన మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు మన హృదయములు ప్రోక్షింపబడియున్నవి కాబట్టి, "మన శరీరములు నిర్మలమైన ఉదకముల స్నానము చేయబడ్డాయి కాబట్టి." (మరో మాటలో చెప్పాలంటే మనం బాప్తిస్మం పొందాము కాబట్టి.) ఈనాడు మనమాయన సన్నిధిని చేరగలుగుతున్నాము. ఈ రెండు అంశాలు భూత కాలమును చూచిస్తున్నాయి. వాటి ఫలితం మనమిప్పుడు చూస్తున్నాము. గతంలో మనం పశ్చాత్తాపం పొంది బాప్తిస్మం పొందాము. అంటే ఇప్పుడు మనం దేవుని సన్నిధిని చేరగల్గుతుండవచ్చు. మనం ఎప్పుడూ దేవుని సన్నిధిని చేరుతుండాలి.

*"నిశ్చలముగా పట్టుకొందము"* (10:23). "మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము" అని గ్రంథకర్త వ్రాస్తున్నాడు. ఈ పత్రిక ఎవరికి వ్రాయబడిందో వారు నిశ్చలముగా లేరు. వారు పట్టు కోల్పోతున్న ప్రమాదంలో ఉన్నారు! ఈ రోజున కూడ కొంతమంది విషయంలో ఇదే సమస్య ఉంది. మనకూ ఈ సందేశం కావాలి: క్రీస్తులో విశ్వాసంలో నిశ్చలముగా పట్టుకొనియుండాలి!

*"ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము"* (చూడు 10:24, 25).[2] ఏం చేయవలెనని ఈ వాక్య భాగం చెప్తుంది? (1) మనం "ఎలా ఒకరినొకరము ప్రోత్సహించుకోవాలో ఆలోచించాలి." ఇతరులు ఏవిధంగా వృద్ధి చెందేలో ప్రోత్సహించబడాలి అన్న విషయమై వారిని ప్రోత్సహించుటకు మనం ప్రయత్నం చేయాలి. (2) ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును "ఒకరినొకరిని ప్రోత్సహించాలి." సాధారణంగా "పురికొల్పడం" అన్న పదం వ్యతిరేక అర్థంలో వాడబడుతుంది. కానీ ఇక్కడ సానుకూల అర్థంలో వాడబడింది. మనం ఏం చేయాలన్న విషయమై ఒకనినొకరము ప్రోత్సహించుకోవాలి, పురికొల్పాలి. (3) "ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును" (KJV) మనం ఒకరినొకరము పురికొల్పలి. దేవుని ప్రజలు ప్రేమించుటకు ఒకరినొకరము పురికొల్పడం అనేది ఆశ్చర్యకరమైన సంగతే! ప్రేమ చూపుటకు పురికొల్పడం అంటే, దేవుని పట్ల మరియు ఒకరినొకరిపట్ల ప్రేమ చూపించుటకు ప్రోత్సహించడమే!

ఈ పనులను మనం ఎలా చేయగలం? మనం కూడుకొనడం ద్వారా ప్రేమ చూపునట్లు, సత్కార్యము చేయుటకు ఒకరినొకరిని ప్రోత్సహించగలము. మనం సహవాసాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. అందుకు ఒకరినొకరిని ప్రోత్సహించుకోవాలి. ప్రోత్సాహం అందించుటకు గల ముఖ్య మార్గం వారిని కలుసుకోవడం. సంఘం కూడుకున్నప్పుడు ఆయా వ్యక్తులు ప్రోత్సాహపర్చడం లేదా నిరుత్సాహపర్చడం అన్నది జరుగుతుంది.

మనం ఒకరినొకరిని ఎందుకు ప్రోత్సహించుకోవాలి? ఎందుకంటే ఆ దినము సమీపిస్తుంది. ఆ దినము అనేది తీర్పు దినమును సూచిస్తుంది. ఆ సమయము సమీపించే కొలది, ఇది మొదటి శతాబ్దం సమయానికల్ల అతి సమీపమైయుంది, ఇప్పటికి మరింత

సమీపంలో ఉంది.

*ఈ బాధ్యతలను నెరవేర్చడానికి మనకు ఎలాంటి ప్రోత్సాహం ఉంది?* మన క్రైస్తవ విధులను నిర్వర్తించడానికి తగిన ప్రోత్సాహం మనకు ఇయ్యబడిన ఆశీర్వాదములో అందిస్తున్నాయి. అంతేగాకుండా "ఇంకనూ ప్రోత్సాహం ఇయ్యబడింది" ఈ పత్రికలో మనం మొదట చూచిన విధంగా (చూడు హెబ్రీయులకు 6) బహుమానం – శిక్ష విధానం ఉంది.

(1) *అవిధేయత యొక్క పర్యవసానాలు* (10:26–31). అవిధేయత యొక్క పర్యవసానాలను గురించి చెప్తూ గ్రంథకర్త ఒకరినొకరు ప్రోత్సహించుకునేలా చేస్తున్నాడు. 26 నుండి 31 వచనాల్లో చెప్పబడిన పాత నిబంధన బల్యర్పణ పరిహారం ఏదీ ఇయ్యబడలేదు. అంటే దేవునికి వ్యతిరేకంగా చేసిన "బహిరంగ తిరుగుబాటుకు" (చూడు నిర్గమకాండము 14:8; సంఖ్యాకాండము 33:3; KJV) పరిహార బలి పేర్కొనబడలేదు. అయితే, క్రొత్త విధానంలోనూ ఇదే కనబడుతుంది. ఇక్కడ మనకు ఇయ్యబడిన మేలైన విధానాన్ని కనుగొనుచున్నాము. ఈ మేలైన విధానపు విధులకు మనం లోబడక పోయినా లేదా నిర్లక్ష్యపెట్టినా, పాత విధానంలోని శిక్షకంటే మరింత తీవ్రమైన శిక్షకు మనం గురవుతాము.

(2) *విధేయులమైతే వచ్చు బహుమానమును గురించిన వాగ్దానం* (10:32–39). క్రైస్తవ్యంలో ఇదివరకే వెచ్చించిన ప్రయాస ప్రయత్నములను గురించి పాఠకులు ప్రోత్సహింపబడుతూ (10:32–34), క్రీస్తును అనుసరించడంలో గల వాగ్దానాలు, బహుమానములను (10:35) గురించి మరియు వారు నమ్మకస్థులుగా ఉండడమును (10:36–39) గురించి కూడ ప్రోత్సహింపబడుతున్నారు.

**ముగింపు**

క్రీస్తుని పరిపూర్ణ బలి మనందరి నిమిత్తమైనది. మనం దానిని అందుకొనగలిగితే మనకు ఆశీర్వాదములు ఉంటాయి. మనకు పాపక్షమాపణ దొరుకుతుంది. నిజమైన గుడారములోకి ప్రవేశించగలుగుతాము. క్రీస్తు మనకు ప్రధాన యాజకునిగా ఉంటాడు.

అత్యున్నత బహుమానమును పొందుకోవాలంటే, మనం దేవున్ని నిరంతరము సమీపిస్తూ, క్రీస్తులో మన విధేయత విశ్వాస విషయంలో నిశ్చలులమైయుంటూ, ప్రేమ, సత్కార్యముల విషయంలో ఇతరులను ప్రోత్సహిస్తుండాలి. ప్రత్యేకించి, ఇతరులను కలిసి సహవాసంలో ఎదుగుట ద్వారా మనం దాన్ని చేయగలము.

దేవుని ప్రణాళికకు విధేయత చూపించడంలో విఫలమయ్యారా? అయితే మీకు ఎదురు కాబోయే విపత్తు ఒకటి ఉంది. మనం దేవుని హస్తాల్లో సురక్షితంగా ఉండాలనుకుంటాము. అయితే, మీరు తప్పిపోతే, మీరు దేవుని ఉగ్రతకు గురయి ఆయన భయంకరమైన చేతిలో పడతారు "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (10:31).

---

సుచనలు

[1]ఒకవేళ ధర్మశాస్త్రము పాపములను క్షమించలేకపోతే, జంతు బలులు పాపములను తీసివేయలేకపోతే (10:4) ధర్మశాస్త్రములోని ప్రజలు ఎలా రక్షించబడతారు? ఇందుకు జవాబు ఏమిటంటే వారు క్రీస్తు రక్తము చేత రక్షించబడ్డారు. ఆ రక్తం ముందుకు, వెనుకకు ప్రవహించి ఆయన మరణం ముందటి పాపములను కూడ తీసివేసింది. ఆయన రక్తం చేత కడుగబడాలంటే, అప్పటి వారు ధర్మశాస్త్రమునకు లోబడి జీవించవలసి యుంది. ఈనాటి వారు సువార్తకు లోబడి జీవించాలి. [2]ఈ పుస్తకంలోని "హెబ్రీయులకు 10:25 గురించిన అధ్యయనము" అన్న భాగమును చూడండి.